# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

https://epaper.telanganaveena.com/

DYNAMIC 5:00PM

శనివారం / 27.01.2024




# కాంగ్రెస్ - బిజెపిది ఫెవికాల్ బంధం

## జూబ్లీహిల్స్ నియోజకవర్గం విస్తృతస్థాయికార్యకర్త సమావేశంలో కేటీఆర్

- కాంగ్రెస్ – బిజెపిది ఫెవికాల్ బంధమని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపంచారు.
- రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున డమ్మీ అభ్యర్థులను పెట్టి బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.
- కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేయడం అంటే బిజెపికి ఓటు వేసినట్లేనని అన్నారు. కాంగ్రెస్ బిజెపి మంచి అవగాహనతో కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు.
- ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఆదానిని తిట్టి.... అధికారంలోకి రాగానే దావోస్లో వెళ్లి ఒప్పందాలు చేసుకొని వచ్చారు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లోను బిజెపి కాంగ్రెస్ కి లబ్ధి చేకూర్చేలా పనిచేసిందని వ్యాఖ్యానించారు.

# అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు..



- కేంద్రమంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు అయింది
- బీహార్ రాజకీయ పరిణామాల నేపథ్యంలో టూర్ క్యాన్సిల్
- అమిత్ షా పర్యటన రద్దు విషయాన్ని వెల్లడించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- అమిత్ షా పర్యటన కొన్ని అత్యవసర పనుల వల్ల రాష్ట్రంలో వాయిదా పడింది
- పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలంగాణపై బీజేపీ నాయకత్వం దృష్టి సారించింది.

## సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

# మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి







**తెలంగాణవీణ,డైనమిక్ :** బేగంపేట్ హోటల్ హరిత ప్లాజాలో ప్రారంభమైన (DIS-HA) అభివృద్ధి కోఆర్డినేషన్ & మానిటరింగ్ కమిటీ సమావేశం. ముఖ్య అతిథి గా పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఆటోలో ప్రయాణం చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..





బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమీక్షా సమావేశం ముగిసిన అనంతరం యూసఫ్ గూడ నుండి తెలంగాణ భవన్ వరకు ఆటోలో వెళ్లిన కేటీఆర్..

# ఢిల్లీలో ఘోర అగ్ని ప్రమాదం

## నలుగురు సజీవ దహనం..

**తెలంగాణవీణ,డైనమిక్ :** రాజధాని ఢిల్లీలోని షహదారాలో ఓ ఇంట్లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. వీధి నంబర్ 26లోని ఓ ఇంటి కింది అంతస్తులో మంటలు చెలరేగాయి. అగ్నిమాపక శాఖ సమాచారం ప్రకారం.. 6:55 గంటలకు మంటలు అదుపులోకి వచ్చాయి. అదే సమయంలో ఇంట్లో చిక్కుకుపోయిన కొంతమందిని కూడా బయటకు తీశారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో వైపర్ రబ్బర్ కటింగ్ ఫ్యాక్టరీ నడుస్తుంది. ప్రజలు పై అంతస్తులలో నివసిస్తున్నారు. మొదట గ్రౌండ్ ఫ్లోర్‌లో మంటలు చెలరేగి వేగంగా మొదటి అంతస్తుకు వ్యాపించాయి.ఈ ప్రమాదంలో ఆరుగురిలో నలుగురు మరణించారు. ఇందులో ఇద్దరు మహిళలు ఉన్నారు. 17 ఏళ్ల బాలుడు, ఏడాది వయసున్న చిన్నారి ఉన్నాడు. అదే సమయంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్రంగా గాయాలయ్యాయి. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే అగ్నిప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై స్పష్టమైన కారణం ఇంకా తెలియరాలేదు. డిసిపి షాహదారా జిల్లా ప్రకారం, పోలీసులు, అగ్నిమాపక శాఖ అపస్మారక స్థితిలో ఉన్న ఇంటి నుండి కొంతమందిని జిటిబి ఆసుపత్రికి పంపారు. అక్కడ వారు చికిత్స పొందుతున్నారు.అగ్నిమాపక అధికారి మాట్లాడుతూ, "అగ్ని ప్రమాదం గురించి



సమాచారం అందుకున్న వెంటనే, బృందం నుండి ఐదుగురిని సంఘటనా స్థలానికి పంపారు. వారి సాయంతో కొంత మందిని సురక్షితంగా ఇంట్లో నుంచి బయటకు తీశారు. అదే సమయంలో పోలీసులకు కూడా సమాచారం అందడంతో పీసీఆర్ వ్యాన్ అక్కడికి చేరుకుంది. క్షతగాత్రులను అపస్మారక స్థితిలో జిటిబి ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ నలుగురు మరణించినట్లు డాక్టర్ ప్రకటించారు.

# సిద్ధం పేరుతో వైసీపీ ఎన్నికల శంఖారావం..



**తెలంగాణవీణ,డైనమిక్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేడు విశాఖలో పర్యటించనున్నారు. సిద్ధం పేరుతో వైసీపీ ఎన్నికల శంఖారావం పూరించడానికి భీమిలీలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. ఈ సభకు దాదాపు 34 నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, గృహసారథులు రావాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. దీంతో ఇప్పటికే పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 3 గంటలకు వైజాగ్ చేరుకోనున్న సీఎం జగన్ భీమిలీ సంగివలసలో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. పార్టీ శ్రేణులతో ఆయన మాటమంతి నిర్వహిస్తారు.అయితే, ఉత్తరాంధ్రలోనే వైసీపీ ఎన్నికల శంఖారావం నిర్వహిస్తుండటంతో సర్వత్రా ఉత్కంఠ రేపుతుంది. ఈ సభను విజయవంతం చేయాలని ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల అధికార పార్టీ ఎమ్మెల్యేలు ప్రయత్నం చేస్తున్నారు. ఇక, సభాప్రాంగణం వెనుక నుంచి జగన్ కాన్వాయ్ రావడానికి వీలుగా ఏర్పాటు చేశారు. అలాగే, సభాప్రాంగణం చదును, హెలిప్యాడ్ ను సైతం అధికారులు సిద్ధం చేశారు. దీంతో ఈ సభ ద్వారా వైసీపీ ఎన్నికల శంఖారావం ప్రకటించనుంది.

# అర్ధరాత్రి లేడీస్ హాస్టల్లోకి చొరబడ్డ ఆగంతకులు





**తెలంగాణవీణ,డైనమిక్ :** పీజీ కాలేజ్ ఉమెన్స్ హాస్టల్ లో ఇద్దరు ఆగంతకులు చొరబడిన ఘటన కలకలం రేపుతోంది. అర్ధరాత్రి ఉమెన్స్ హాస్టల్ లోని బాత్ రూం లో ఇద్దరు ఆగంతకులను గుర్తించిన విద్యార్థినిలు గట్టిగా కేకలు వేశారు. వారిని పట్టుకునేందుకు విద్యార్థినులు పరుగులు పెట్టారు. అయితే ఇద్దరు ఆగంతకుల్లో ఒకరు అక్కడి నుంచి తప్పించుకుని హాస్టల్ నుంచి పరార్ అయ్యాడు. అయితే ఒకరు ఆగంతకున్ని పట్టుకున్న విద్యార్థినిలు దేహశుద్ధి చేశారు. ఆగంతకుని అక్కడే కట్టేసి విద్యార్థులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటా హుటిన పీజీ కాలేజ్ ఉమెన్స్ హాస్టల్ క్యాంపస్ కు వచ్చారు. ఆగంతుకుని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించకుండా విద్యార్థినిలు అడ్డుకుంటున్నారు. తమకు న్యాయం జరిగే వరకు తీసుకుపోవద్దంటూ పోలీసు వాహనాలకు విద్యార్థినులు అడ్డంగా కూర్చున్నారు. వాహనాలు కదిలించేది లేదని భీష్మించుకుని ఆందోళన కొనసాగిస్తున్నారు.దీంతో పీజీ ఉమెన్స్ ఉమెన్స్ కాలేజ్ క్యాంపస్ కి రిజిస్ట్రార్ వచ్చారు. రిజిస్ట్రార్కు వ్యతిరేకంగా విద్యార్థినిలు ఆందోళన చేపట్టారు. పీజీ కాలేజీ ప్రిన్సిపాల్‌తో పాటు వీసీ పై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. స్టూడెంట్స్ కు నచ్చచెప్పేదుకు అధికారులు, పోలీసులు శత విధాల ప్రయత్నం చేస్తున్నారు. అయినా విద్యార్థినిలు ససేమిరా అంటున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఉస్మాని యూనివర్సిటీకి చెడ్డ పేరు తెచ్చేలాగా అధికారులు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. గుడారాలాంటి హాస్టల్లో తాము నివసిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన రక్షణ లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి ఒకే ఒక్క ఫిమేల్ సెక్యూరిటీ గాడు ఉంటుందని, దీంతో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతూనే ఉన్నాయని చెప్పినా.. అయినా యూనివర్సిటీ అధికారులు, కాలేజీ సిబ్బంది పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు.

# హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ బాలకృష్ణ రిమాండ్

**తెలంగాణవీణ,డైనమిక్ :** హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ బాలకృష్ణ ఆస్తులపై కొనసాగుతున్న విచారణ కొనసాగుతుంది. హెచ్ఎండీఏలో సంవత్సర కాలంగా బాలకృష్ణ అనుమతులపై విచారణ కొనసాగుతుంది. ఇక, బాలకృష్ణకు సహకరించిన అధికారుల పాత్రపై కూడా ఎంక్వైరీ కొనసాగుతుంది. నేడు హెచ్ఎండీఏ మాజీ డెరెకర్ శివ బాలకృష్ణను ఏసీబీ అధికారులు కస్టడీలోకి తీసుకునే అవకాశం ఉంది. దీనిపై ఏసీబీ కోర్ట్ లో ఇప్పటికే కస్టడీ పిటీషన్ ను అధికారులు దాఖలు చేశారు. అయితే, బాలకృష్ణ రిమాండ్ రిపోర్ట్ లో కీలక అంశాలను వెల్లడించారు. లే అవుట్ అనుమతుల కోసం భారీగా లంచాలు డిమాండ్ చేసినట్లు సమాచారం.. అప్లికేషన్ లో తప్పులు వున్నాయని మభ్యపెట్టి వారి నుంచి భారీగా లాభాలు పొందినట్లు ఏసీబీ గుర్తించింది. ప్లాట్ ల నిర్మాణాల్లో విల్లాలను సైతం లంచంగా బాలకృష్ణ పొందినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. తన బినామీల పేరిట విల్లా రిజిస్ట్రేషన్ చేయించినట్లు తెలుస్తుంది.ఇక, బాలకృష్ణ అధ్వర్యంలో హెచ్ఎండీఏ, రెరాలో భారీగా అక్రమాలు జరిగినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. HMDA ఆఫీసులోని 5వ అంతస్థులో కొద్ది మందికి మాత్రమే ప్రవేశం ఉండేదని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. ఏసీబీ రేడార్లో బాలకృష్ణకు పరోక్షంగా సహకరించిన 30 మంది అధికారులను విచారణ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



బాలకృష్ణ ఫోన్లను ఏసీబీ రిట్రైవ్ చేస్తుంది. అలాగే, రెండు సంవత్సరాల క్రితమే బాలకృష్ణపై ఏసీబీకి ఫిర్యాదులు వచ్చాయి. ఇక, HMDAలోని 3 జోన్ లపై బాలకృష్ణకు పట్టు ఉంది. జోన్ ల కేటాయింపులను పలువురికి విస్తృత ప్రయోజనాలు కల్పించినట్లు ఆరోపణలు ఉన్నాయి. తన పరిధిలో ఉన్న జోన్ లో ఒక్కో ఎకరం 20 కోట్ల రూపాయలకు పైబడే ఉండేది. వట్టినాగులపల్లిలో భూ వినియోగ మార్పిడి జీఓపై ఏసీబీ ఫోకస్ పెట్టింది. ఇక, బాలకృష్ణను కస్టడీలోకి తీసుకున్నాక బ్యాంక్ లాకర్లు కూడా ఓపెన్ చేసేందుకు ఏసీబీ అధికారులు ప్లాన్ చేశారు.

# మేడారంలో మంత్రి సీతక్క మకాం

**తెలంగాణవీణ,డైనమిక్ :** వరంగల్ జిల్లాలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ బాధ్యతను సీతక్క – కొండా సురేఖ ఇద్దరు మహిళా మంత్రులు పరిశీలన వేగవంతం చేశారు. అదే ములుగు నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి సీతక్క... మేడారంలో తన సత్తా చాటారు. గత జాతర అనుభవాలను దృష్టిలో



ఉంచుకుని అధికార యంత్రాంగాన్ని నడుపుతూ అమ్మలకు కూడా సేవ చేస్తున్నారు. మేడారం మహాజాతరకు 25 రోజులు మాత్రమే మిగిలి ఉంది. జాతరకు నెల రోజుల ముందు నుంచే భక్తులు బారులు తీరారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జాతర ఏర్పాట్లలో వేగం పెంచింది. ఈ నెల 31లోగా అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లకు డెడ్ లైన్ ఇచ్చారు. ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు మేడారం మహాజాతర జరగనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ జాతరను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిసోందన్నారు. అయితే మహాజాతరలో అమర్చిన సీసీ ఫోటేజ్ ను సీతక్క పరిశీలించారు.